క్లుప్తంగా

గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రచారం

సాలూరు: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేపట్టారు. ఈ మేరకు మంగళవారం సాలూరు మండలంలోని మామిడిపల్లి, బాగువలస, పెదపధం, అంటివలస తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంట్లో దీపావళి జ్ఞాన జ్యోతి వెలగాలని చెబుతూ దీపావళి ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు రామినాయుడు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శ్రద్ధగా చదవాలి



వెంగాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను ప్రశ్నిస్తున్న ఎంఈఓ సామల

బలిజిపేట: విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి విద్యను అభ్యసించి ఉన్నత విద్యావంతులుగా తయారుకావాలని ఎంఈఓ-1సామల సింహాచలం సూచించారు. ఈ మేరకు మండలంలోని వెంగాపురం, మిర్తివలస ప్రాథమిక పాఠశాలను ఆయన మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో రికార్డులను పరిశీలించారు. అనంతరం తరగతి గదులను పర్యవేక్షించి విద్యార్థుల నైపుణ్యాన్ని తెలుసుకున్నారు. బోర్డుపై రాసి ఉన్న పదాలను చదివించి వారికి తగు సూచనలు చేశారు. మెనూను పరిశీలించి ఆ ప్రకారం వంటలు వండిందీ? లేనిదీ? తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఈఎన్‌సీ శ్రీనివాస్

సాలూరు: మండలంలోని గిరిజన గ్రామాల్లో ఐటీడీఏ ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను గిరిజన సంక్షేమశాఖ ఈఎన్‌సీ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మండలంలోని కరాసవలస, తోణాం, పట్టుచెన్నేరు, కందులపథం,పెదపదం పంచాయతీల్లో జరుగుతున్న బీటీ రోడ్ల పనులను తనిఖీ చేశారు. పనుల నాణ్యంగా త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఈ సందర్భంగా కోరారు. ఆయన వెంట ఐటీడీఏ ఈఈ శాంతేశ్వరరావు, డీఈ మణిరాజ్, ఏఈ సంతోష్ తదితరులు ఉన్నారు.

మారేయపాడులో వైద్యశిబిరం



గ్రామంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరం


సాలూరు: మండలంలోని గిరిశిఖర మారేయపాడు గ్రామంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. తమ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం ఏర్పాటుచేయాలని ఇటీవల గ్రామస్తులు వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్‌ను కోరారు. దీనికి ఆయన తక్షణమే స్పందించి అధికారులతో మాట్లాడి వైద్యశిబిరం ఏర్పాటుచేయించారు. ఈ మేరకు బాగువలస పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రఘురాం ఆధ్వర్యంలో సిబ్బంది మారేయపాడులో ప్రజలకు వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు.

500 లీటర్ల సారా స్వాధీనం

పాచిపెంట: ఆటోలో అక్రమంగా సారా తరలిస్తున్న ఓ వ్యక్తి నుంచి 25 క్యానుల్లో 500 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ ఫక్రుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కర్రివలస పంచాయతీ చాపరాయివలస గ్రామానికి చెందిన కునేటి కిశోర్ ఒడిశా నుంచి ఆటోలో 25 క్యాన్లతో సారా తరలిస్తున్నాడని అందిన సమాచారం మేరకు, ఎన్‌హెచ్ 26పై పద్మాపురం పంచాయతీ రొడ్డవలస జంక్షన్ వద్ద మంగళవారం ఉదయం కాపుకాసి పట్టుకున్నారు. అనంతరం సారా క్యాన్లను స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

జగన్‌పాలన స్వర్ణయుగం

● ఎమ్మెల్యే జోగారావు



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలన స్వర్ణయుగంలా ఉందని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ఈ మేరకు బలిజిపేట మండలంలోని వెంగాపురంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో పేద, అట్టడుగు, నిమ్న, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాల అమలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు, ఉపాధిమార్గాలతో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎవరికీ ఎటువంటి లోటులేకుండా పాలన చేస్తున్నారన్నారు. ఇటువంటి పాలనలో అందరూ సుభిక్షంగా ఉన్నారంటే అది స్వర్ణయుగంగా చెప్పుకోక తప్పదన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అవాకులు, చవాకులు చెప్పినా వారికి జగన్‌మోహన్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేసి సరైన సమాధానం చెప్పాలని కోరారు. రూపాయి లంచం లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వమని అందుకే ఆయనే రాష్ట్రానికి తిరిగి సీఎం అవాలని ప్రతిపక్షాలకు సమాధానం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అమ్మడమ్మ, ఎంపీటీసీ మురళి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు వి.సాయిరాం, ఏఓ భానుమూర్తి, ఎంఈఓ సామల సింహాచలం, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు గంగయ్య, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎం.వెంకంపేటలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

మక్కువ: మండలంలోని ఎం.వెంకంపేట గ్రామంలో జెడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడుల ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రగతి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి వివరించారు.గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరిస్తూ వారి నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, వలంటీర్, సచివాలయ వ్యవస్థలతో పాటు భవిష్యత్తు తరాలకు అండగా ఉండేలా జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ బలగ మధు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు , గృహసారథులు పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించండి

సాలూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు 'రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం మంగళవారం సాలూరు మున్సిపాలిటీలోని దేవరవీధి సచివాలయం, మండలంలోని కూర్మరాజుపేట సచివాలయం, పాచిపెంట మండలం పి.కోనవలస సచివాలయాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల పరిధిలోని ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందజేసిన నగదు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా అత్యంత పారదర్శకంగా పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. జగన్‌తోనే ఈ సంక్షేమాభివృద్ధి పాలన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో మక్కువ మండలాధ్యక్షుడు మావుడి రంగునాయుడు, జెడ్పీటీసీ మావుడి శ్రీనువాసులు నాయుడు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్‌ఛైర్‌పర్సన్ జర్జాపుదీప్తి, వైస్ ఛైర్మన్ వంగపండు అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు జర్జాపు సూరిబాబు, సచివాలయం కన్వీనర్ గిరిరఘు, కౌన్సిలర్‌లు, వైస్‌ఎంపీపీ రెడ్డి సురేష్, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు సువ్వాడ భరత్ శ్రీనివాస్, సర్పంచ్‌లు,వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డోలబాబ్జీ, జేఎస్‌సీ కన్వీనర్ తట్టికాయల గౌరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికీ వెళ్లి వివరిస్తున్న మావుడి శ్రీనివాసరావు, రంగునాయుడు



సాలూరు: మున్సిపాలిటీలోని దేవరవీధి సచివాలయంలో నిర్వహిస్తున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

జోగింపేటలో ర్యాలీ



సీతానగరం: వై ఏపీ నీడ్స్ జగన్ బ్యానర్‌తో ర్యాలీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

సీతానగరం: గ్రామాల్లో ప్రతి ఇంటికీ, ప్రతి పౌరుడికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా చేకూర్చే మేలును వివరిస్తూ రూపొందించిన వైఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమం మంగళవారం సీతానగరం మండలం జోగింపేటలో పండగ వాతావరణంలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకుడు బి.శ్రీరాములునాయుడు, పార్టీ మండలాధ్యక్షుడు బి.చిట్టిరాజు తదితరులు జోగింపేట సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి పనుల (డిస్‌ప్లే బోర్డులను)పట్టికను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను పార్టీ మండలాధ్యక్షుడు బి.చిట్టిరాజు ఆవిష్కరించారు. తరువాత వైఏపీ నీడ్స్ జగన్ నినాదంతో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, వలంటీర్లతో కలిసి గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కె.శ్రీనివాసరావు, సీడీసీ మాజీచైర్మన్ రామకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండలపరిషత్ ఏఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, ఈఓపీఆర్డీ కె. కుమారవర్మ, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఆర్వీ పార్థసారథి, బి ముకుందరావు, డి.సింహాచలం, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు గృహసారథులు పాల్గొన్నారు.

తాళ్లబురిడిలో ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలు



తాళ్లబురిడిలో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ నిహారిక

పార్వతీపురంటౌన్: ఫ్యామిలీ డాక్టర్ విధానం(ఎఫ్‌పీసీ) ద్వారా గ్రామాల్లో ఇళ్లవద్దనే వైద్యసేవలు అందిస్తున్నట్లు వైద్యాధికారిణి నిహారిక తెలిపారు. ఈ మేరకు పార్వతీపురం మండలంలోని తాళ్లబురిడిలో ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా 81 మందికి మంగళవారం వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నెలలో రెండుసార్లు వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామస్తుల ఆరోగ్యానికి పెద్దపేట వేస్తున్నామన్నారు. గ్రామంలో 151 రకాల మందులు అందించడంతో పాటు, 17 రకాల రక్త పరీక్ష ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు.

గర్భిణులు, మంచాన పడి వున్న రోగుల ఇళ్లవద్దకే వెళ్లి వైద్యసేవలు అందించామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యాన్ని పరిశీలించి వారిలో అనారోగ్యంగా ఉన్నవారికి మందులు అందజేయడంతోపాటు ఐరన్ మాత్రలను అందజేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో 104 సిబ్బంది, ఆశ, ఎంఎల్‌హెచ్‌పీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



బలిజిపేట: వెంగళరాయపురం పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

బలిజిపేట: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని మండలంలోని పాఠశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా వెంగళరాయపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవం ప్రాధాన్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ సందర్భంగా వివరించారు. నెహ్రూకు చిన్నపిల్లలంటే ఎంతో ఇష్టమని వారితో ఎక్కువ సమయం గడిపేవారని అందువల్ల ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు ప్రసాదరావు, వేణుగోపాలరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీతానగరంలో..

సీతానగరం: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం సీతానగరంలోని గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాలను లైబ్రరీ నిర్వాహకుడు వెంకటరావు ప్రారంభించారు. అంతకుముందు నెహ్రూ చిత్ర పటానికి నిర్వాహకులు విద్యార్థులు, పాఠకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ జి సూరిదేముడు నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ప్రసన్నలక్ష్మి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. గ్రంథాలయ పాఠకులు మాట్లాడుతూ గ్రంథాలయాలను విజ్ఞాన కేంద్రాలుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 ఎంవీ రమణ, ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



పార్వతీపురం టౌన్: సమావేశంలో మాట్లాడుతున్న గ్రంథాలయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.పారినాయుడు



నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

సాలూరు: పట్టణంలోని శాఖాగ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ దాసు మాట్లాడుతూ, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల ఆవశ్యకతను వివరించారు.

ప్రతి ఒక్కరూ మంచి పుస్తకాలు చదవాలి

పార్వతీపురంటౌన్: విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బీవీ పట్నాయిక్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఏకలవ్య పాఠశాలలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం, బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూచిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించి జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాకేంతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ ప్రతి ఒక్కరికి పుస్తక పఠనం తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు. సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదగాలంటే జ్ఞాన సంపద అవసరమని, పుస్తకపఠనం ద్వారా అది సాధ్యమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.పారినాయుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుస్తకపఠనం అలవర్చుకోవాలని, అందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి తీరిక సమయంలో తల్లిదండ్రులతో కలిసి వారంలో ఒకసారైనా గ్రంథాలయాలను సందర్శించి, విజ్ఞానాన్ని సంగ్రహించి భావిభారత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు టి.శివకేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు పత్తికొనుగోలు కేంద్రం ప్రారంభం



ఏఎంసీ చైర్‌పర్సన్ దండి అనంతకుమారి

సాలూరు: పట్టణంలోని ఏఎంసీ కార్యాలయంలో పత్తికొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించనున్నట్లు ఏఎంసీ చైర్‌పర్సన్ దండి అనంతకుమారి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వారు క్వింటా పత్తిని నాణ్యత ఆధారంగా రూ.7,020 కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తారని తెలిపారు. పత్తి అమ్మకానికి తీసుకువచ్చే ముందు రైతులు వారి ఆధార్‌కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకంతో స్థానిక ఆర్‌బీకేల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకుని టోకెన్ పొందాలని సూచించారు. టోకెన్ పొందిన తరువాత మాత్రమే పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని స్పష్టం చేశారు. నిజమైన పత్తి పండించిన రైతులు, కౌలు రైతుల దగ్గర మాత్రమే పత్తి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఆకట్టుకున్న స్వరనీరాజనం



మాట్లాడుతున్న డాక్టర్ వాదాడ గణేశ్వరరావు

సాలూరు: స్వరమిత్ర కబీర్‌షా సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన స్వర నీరాజనం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ మేరకు కబీర్‌షా 16వ సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని పట్టణంలోని సీతారామ ధర్మశాల వద్ద మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కబీర్‌షా పార్టీ ఆర్కెస్ట్రా గాయనీగాయకులు ఆలపించిన సినీ గీతాలు శ్రోతలను అలరించాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు కబీర్‌షా గొప్పతనాన్ని, ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుని ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ వాదాడ గణేశ్వరరావు, జర్జాపు ఈశ్వరరావు, సూరిబాబు, అప్పికొండ సాంబమూర్తి, బాషా, పట్నాల ఈశ్వరరావు, కిలపర్తి దాలినాయుడు, నరసింహమూర్తి, రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేవీకే సేవలపై అవగాహన

గుమ్మలక్ష్మీపురం: కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు అందించే వివిధ రకాల సేవలపట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మండ ఎంపీపీ స్కూల్ హెచ్‌ఎం పి.దేవానంద్ అన్నారు. పాఠశాల విద్యార్థులను మంగళవారం కురుపాం మండలంలోని రస్తాకుంటాయి వద్ద ఉన్న కృషి విజ్ఞాన కేంద్రానికి క్షేత్రపర్యటనకు తీసుకువెళ్లారు. కేవీకేలో వివిధ రకాల పంటలపై చేస్తున్న పరిశోధనలు, వాటి ఆవశ్యకతను గృహవిజ్ఞాన శాస్త్రవేత్త ఉమాజ్యోతి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సహోపాధ్యాయులు జి.గణేష్, సుబ్బారావు ఉన్నారు.

జగనన్న ప్రగతి పథం పోస్టర్ ఆవిష్కరణ



ప్రగతి పథం ఐటీ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కళావతి

భామిని: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న చేస్తున్న సంక్షేమ యజ్ఞంలో సాధించిన ఫలాలను ప్రజలకు అందిస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా వింగ్ ఆధ్వర్యంలో భామినిలో జగనన్న ప్రగతి పథం పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 18 తేదీన విజయవాడలో ఐటీ వింగ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ర్యాలీని విజయవంతం చేసి జగనన్న పథకాలను ప్రపంచానికి తెలియపర్చాలన్నారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మెషీన్ల అందజేత



మహిళకు కుట్టు మెషీన్ అందజేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్: మండలంలోని అడ్డాపుశీల గ్రామంలో ఎన్ఆర్ఐ సుధీర్‌కుమార్ పట్నా సౌజన్యంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో మహిళలకు నాలుగు నెలల శిక్షణ అనంతరం ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా కుట్టు మెషీన్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు కుట్టు మెషీన్ ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. సుధీర్‌కుమార్ పట్నా అడ్డాపుశీల గ్రామానికి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. ఆయన ఎక్కడో ఉన్నా సరే అడ్డాపుశీల గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజల స్థితిగతులను మెరుగుపరిచేందుకు చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, రామకృష్ణ, ఎంపీటీసీ ఎస్.కృష్ణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అక్కేన సుందరంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి


● డీఐఓ జగన్మోహనరావు



బలిజిపేట పీహెచ్‌సీలో అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న డీఐఓ జగన్మోహనరావు

బలిజిపేట: పీహెచ్‌సీల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డీఐఓ) టి.జగన్మోహనరావు తెలిపారు. ఈ మేరకు బలిజిపేట, అరసాడ పీహెచ్‌సీలను ఆయన మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఓపీ నిర్వహణ, ల్యాబ్‌లను తనిఖీ చేశారు. ఏవిధమైన ఆరోగ్య సమస్యలతో రోగులు వస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల రోగుల పరీక్షల రికార్డులు పరిశీలించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, దీనిపై గర్భిణులకు అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణుల నమోదు త్వరగా జరగాలని, వారికి తగిన ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించాలని తెలిపారు. ఐదేళ్లలోపు చిన్నారులు, గర్భిణులకు టీకా నిర్వహణ సక్రమంగా జరగాలని స్పష్టం చేశారు. జేఏఎస్‌లో గుర్తించిన రిఫరల్స్‌కు చికిత్స జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. కార్యక్రమంలో వైద్యాధికారులు కిరణ్మయి, శశిధర్, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు గండి పూడ్చివేత



సోమవారం మాదినాయుడు చెరువుకు పడిన గండి



మంగళవారం గండిని పూడ్చి వేయిస్తున్న దృశ్యం

సీతానగరం: మండలంలోని రామవరం గ్రామంలో గల మాదినాయుడు చెరువు గట్టుకు గండిపడిన 24 గంటల్లోనే మరమ్మతులు చేపట్టడానికి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు ఇరిగేషన్ ఏఈ సోమేశ్వరరావు, నిర్వాహకుడు ఆర్.తవిటినాయుడు మాట్లాడుతూ ఆదివారం రాత్రి మదుమువద్ద గండిపడడంతో చెరువులో నీరంతా వరిచేను మడులలో పారడం, మేటలు వేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు యంత్రాలతో మట్టి తరలించి 24 గంటల్లోనే గండిపూడ్చివేశామని చెప్పారు.

నేడు వాహనాల వేలం

జియ్యమ్మవలస: మండలంలోని చినమేరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో సారా కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈనెల 15న వేలం వేస్తున్నట్లు ఎస్సై కళాధర్ తెలిపారు. వివిధ కేసుల్లో పట్టుబడిన 5 ద్విచక్ర వాహనాలను పాలకొండ డీఎస్పీ ఆధ్వర్యంలో సాయంత్రం 3 గంటలకు వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆధార్ కార్డుతో పాటు రూ.1000 డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని కోరారు.